తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

గురువారం 19 ఫిబ్రవరి 2026

పేజీలు : 8



Follow :

## అధిక లోడుతో వెళ్తున్న కంకర,మట్టి లారీలను

# అడ్డుకున్న కుర్మపల్లి గ్రామస్తులు

- రోడ్డుపై బైఠాయించి ధర్నా, వంటవార్పు తో నిరసన
- అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్
- సర్పంచ్ జి లక్ష్మి
- లింగయ్య, ఉప సర్పంచ్ బి కుమార్





**పెద్దపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**
కంకర, చిప్స్, డాంబర్ ప్లాంట్ లో తయారీ చేసిన డాంబర్, మట్టి లతో నిత్యం వందలాది హెవీ వాహనాలు, టిప్పర్లు అధిక లోడ్ తో వెళుతున్న భారీ వాహనాలు, టిప్పర్లు,లారీలతో రోడ్డు పూర్తిగా చెడిపోయి నానా తంటాలు పడుతున్నామని పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామస్థులు బుధవారం భారీ సంఖ్యలో ఆందోళన చేపట్టారు.రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రోడ్డుపై వంటా వార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెవీ వాహనాలు వల్ల రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని గ్రామస్థులు రోడ్డు గుండా వచ్చే వానాలను అడ్డుకున్నారు. రెండు సంవత్సరాల నుండి గ్రామస్తులు అనేకసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని, క్రషర్, డాంబర్ ప్లాంట్, ఆయా కంపెనీల యజమాన్యాల కనీస స్పందన, చా ం ఎా ణి లో మాట్లాడదామన్న ఇంచార్జీలు బాధ్యత వహించడం లేదని దుమ్ము, ధూళి తో అనేక వ్యాధులు, వ్యాపిస్తున్నాయని, చుట్టుపక్కల ప్రాంత ఇండ్లపైకి దుమ్ము వచ్చి కాలుష్యం వచ్చే ప్రమాదం ఉందని వెంటనే అధికారులు, స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని మాకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ సర్పంచ్ గొర్రె లక్ష్మి లింగయ్య, ఉప సర్పంచ్ బిటి అశోక్, వార్డ్ సభ్యులు మా సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసనను ఇంకా ముందుకు తీసుకపోతామని డిమాండ్ చేశారు. రూరల్ ఎస్సై బి మల్లేశం ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ. జి సారయ్య గౌడ్



**పెద్దపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాలతో సత్కరించారు. పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించడం కోసం తమ సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు ఇవ్వాలని చైర్మన్ మల్లయ్య సారయ్య గౌడ్ ను కోరారు.ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు సహాయ సహకారాలు అందించి పెద్దపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.

## నూతన చైర్మన్ గా ఎన్నికైన బిరుదు సమత-రాధాకృష్ణకు ఘనంగా సన్మానం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దివంగత బిరుదు రాజమల్లు కుమారుడు,మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత-రాధకృష్ణ సుల్తానాబాద్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు ఆశీస్సులతో ఎన్నికైన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి జిల్లా మేరు సంఘం పక్షాన మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా,రాష్ట్ర నాయకునిగా మేరు సంఘం తరపున సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పటేల్ కి ప్రత్యేక శుభాకాంక్షలతో అభినందనలు తెలిపిన పెద్దపల్లి మండలం ముత్తారం-ధర్మాబాద్ గ్రామం చెందిన కీర్తి రాజయ్య మేరు సంఘం ఉపాధ్యక్షులు, రాష్ట్ర నాయకులు.

## రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు

### వ్యవసాయ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**
రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి అధికంగా యూరియా వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా పథకం కింద అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతు బీమా కింద రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఏ కారణం చేత మరణించినప్పటికీ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా సొమ్ము వెంటనే అందుతుందని, ఈ పథకం అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించ వద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతు నమోదు కార్యక్రమం (ఫార్మర్ రిజిస్టర్) క్రింద ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలని, ఈ ప్రక్రియలో ఏదైనా రైతు పేరు నమోదు కాని పక్షంలో వారికి పీఎం కిసాన్ సమాన్ నిధి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం అందించే సహాయం అందకుండా పోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు మన రైతులకు తప్పనిసరిగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కోనసాగాలి

- 3వ వైర్ ప్రతిపాదనలను గ్రామాలు అందించాలి
- పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :**
నిబంధనల ప్రకారం పంచాయతీ పాలన కోనసాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీ లలో 3వ విద్యుత్ వైర్ లేకుండా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల జాబితాను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి తప్పనిసరిగా 3వ విద్యుత్ వైర్ ను మిగతా 7లో

## మీరు చేసిన అభివృద్ధి ఏంటి?

- ఎమ్మెల్యేగా రెండున్నర ఏళ్లుగా వేములవాడకు ఏం చేశారో చెప్పండి
- ఆది శ్రీనివాస్‌కు తీరుపై బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్



**వేములవాడ, ఫిబ్రవరి 18 (జనంసాక్షి)**
వేములవాడ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. స్థానిక ఎమ్మెల్యే తీరుపై బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. ప్రతిసారి పెండింగ్‌లో ఉన్న పనులను గాడిలో పెడుతున్నామని చెబుతున్నారే తప్ప, గత రెండున్నర ఏళ్లుగా మీరు కొత్తగా సాధించిన అభివృద్ధి ఏంటో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ?రాజన్న దేవాలయ అభివృద్ధి కోసం రూ.150 కోట్లు వెచ్చించామని చెబుతున్న మాటల్లో వాస్తవమెంత అని చల్మెడ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎంత నిధులు ఖర్చు చేశారో భక్తులకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే వేములవాడ రూపురేఖలు మారాయని గుర్తు చేస్తూ గుడి చెరువులో 35 ఎకరాల భూమి సేకరణ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, గుడి చెరువు కట్ట సుందరీకరణ వంటి పనులన్నీ తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. అలాగే మిడ్ మానేరు నుండి గుడి చెరువులోకి కొత్త పైపులైన్ వేసి నీటి సమస్యను తీర్చిన ఘనత కూడా బిఆర్ఎస్ దేనని ఆయన గుర్తు చేశారు.? రాజకీయ అంశాల ప్రస్తావిస్తూ సొంత పార్టీలో గెలిచిన వారికి కాకుండా, బిఆర్ఎస్ నుండి వెళ్లిన వారికి వైస్ ఛైర్మన్ పదవి ఎందుకు కట్టబెట్టారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలుపుతూనే, తమపై అనవసర విమర్శలు చేయడం మానుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు చల్మెడ హితవు పలికారు.

# మజీద్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రం చేయించిన కార్పోరేటర్ చక్రపాణి



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** పట్టణములోని మజీద్ వద్ద, చూట్టు పరిస రాలను బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మైనార్టీ రంజాన్ మాసం పురస్కరించుకొని మైనార్టీ సోదరులు మజీద్ వెళ్లే దారిలో రోడ్డుకు కిరువైపుల పిచ్చి చెట్లు పెరుగాయని స్థానిక 18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణికి తెలియజేయగానే వెంటనే అక్కడ ప్రాంతాన్ని మున్సిపల్ ట్రాక్టర్ ద్వారా వెంటనే బ్లడ్ ట్రాక్టర్ ద్వారా పరిసర ప్రాంతాల్ని శుభ్రపరిచారు. అదేవిధంగా ఆ దారిలో వెళ్తుంటే వీధి దీపాలు లేని విషయాన్ని చెప్పిన వెంటనే స్పందించి అక్కడున్న స్థానిక ఎలక్ట్రిషన్‌కి చెప్పి లైట్లు కూడా అమర్చడం జరిగి ంది. మైనార్టీ సోదరులు 18 డివిజన్ కార్పొరేటర్‌కి దేవనపల్లి చక్రపాణికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట మైనార్టీ నాయకులు సల్లావుద్దీన్, అష్రఫ్, మాశుక్ రబ్బాని, బస్తీ వాసులు ఉన్నారు.

## శ్రీపాద విగ్రహానికి పూలమాల వేసిన కార్పోరేటర్ చక్రపాణి



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :** రామగుండం కార్పొరేషన్ 18 వ డివిజన్ కార్పొరేటర్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళ వారం స్వర్గీయ మాజీ స్పీకర్ జిల్లా శ్రీపాదరావు విగ్రహానికి భారీ ఎత్తున గజ మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆశీస్సులతో దేవనపల్లి చక్రపాణి గెలుపొందారని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవనపల్లి చక్రపాణిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించిన నాయకు లకు, కార్యకర్తలకు, డివిజన్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శ్రీపాద ఆశయా లకు అనుగుణంగా పని చేస్తానని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతానని కార్పోరేటర్ చక్రపాణి అన్నారు. ఈ కార్యక్రమంలో మారం కుమా ర్‌యాదవ్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పరకాల ప్రశాంత్, ఎండి. సల్లావుద్దీన్, మషుక్ రబ్బానీ, బూర్ల సంపత్, గపూర్, శంకర్ గౌడ్. కృష్ణ ఇమ్రాన్, అనిల్. శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆల్ ఇండియా బంజారా మండల అధ్యక్షులు లకవత్ నర్సింలు ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి 287, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందర్ నాయక్ మాట్లాడుతూ బంజారుల ఆరాధ్య సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వము అధికారకంగా నిర్వహించాలి . పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలి సద్గురు సేవాలాల్ మహారాజు జీవిత చరిత్ర ప్రజలకు తెలియజేసే బాధ్యత ప్రభుత్వం దే మండలంలో మహారాజ్ సంఘ భవనానికి 20 గుంటల భూమిని అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వినోద్ కుమార్ మండల అభివృద్ధి అధికారి లచ్చులు, ఎంపీఓ వైద్, సేవలల్ తండా సర్పంచ్ భుక్య సరిత రవి, సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు, మింగని మనోహర్, వివిధ గ్రామాల పంచా యతీ కార్యదర్శులు, తండాల నాయకులు పాల్గొన్నారు వివిధ పార్టీల నాయకులకు సన్మానించిన డాక్టర్ చందర్

## బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమి పూజా



**ముత్తారం ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో బీరప్ప ఆలయ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కలిసి బుధవారం భూమి పూజ చేశారు. గొల్ల కుర్మ సంఘం వారి ఆరాధ్య దైవం అయిన బీరప్ప స్వామి మందిర నిర్మాణానికి దాతలు సంహరించడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.అనంతరం కుర్మ సంఘం సభ్యులు సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్,మండల అధ్యక్షుడు బాలాజీలను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గొల్ల కుర్మ కులస్తులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆకాశంలో నెలవంక దర్శనం.. నేటి నుంచే రంజాన్



**ముస్తాబాద్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 18 నుంచి ప్రారంభం కానుంది. సౌదీ అరేబియాలో నెలవంక కనిపించినట్లు మతపెద్దలు తెలిపారు.అయితే రంజాన్ మాసం దాదాపు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కాబోతోంది. గతంలో 1995 ఫిబ్రవరి 1వ తేదీన రంజాన్ మాసం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పుడే మళ్లీ ఫిబ్రవరిలో రంజాన్ మాసం ప్రారంభం కావడం విశేషం. మరోవైపు రంజాన్ నేపథ్యంలో ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటును ప్రభుత్వాలు కల్పించిన విషయం తెలిసిందే.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత పవిత్ర పండుగా భావించే రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానుంది. పవిత్ర మక్కా మసీదు నెలకున్న సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం ఇవ్వడంతో రేపటి నుంచి అధికారికంగా రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. అలాగే సౌదీ సుప్రీం కోర్టు కూడా రంజాన్ ప్రారంభాన్ని ధృవీకరించింది. భారత్ లో సౌదీ ప్రకటనను అనుసరిస్తారు కాబట్టి ఇక్కడ కూడా రంజాన్ మాసం ప్రారంభం అయినట్టుగా భావించవచ్చు. ఇక రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు ఒకరికొకరుశుభాకాంక్షలుతెలుపుకుంటున్నారు.మరోవైపు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉపవాసాలు పాటించే ఉద్యోగుల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటలకే విధులు ముగించుకునేలా అనుమతి ఇచ్చింది. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఈ మేరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించింది. తాజా నిర్ణయంతో ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 20 వరకు ముస్లిం ఉద్యోగులు తమ విధులను సాయంత్రం 4 గంటలకే ముగించుకునే అవకాశం ఉంటుంది. ఇక ప్రభుత్వ నిర్ణయంపై ముస్లిం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎల్లారెడ్డిపేటలో ప్రతి శనివారం గొర్రె, మేకల అంగడీ



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రీ డిగ్రీ కళాశాల, సాధు వెంకటరెడ్డి కళాశాల మధ్యగల ఖాళీ మైదానంలో ప్రతి శనివారం గొర్రె, మేకల అంగడిని ఏర్పాటు చేయడానికి బుధవారం గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు ఆధ్వర్యంలో పంచాయితీ పాలకవర్గం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎలగందుల నర్సింహులు మాట్లాడుతూ గొర్రె, మేకల వ్యాపారులు, పెంపకం దారులు, యాదవులు, ఆరే కటిక సోదరులు ప్రతి శనివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించే గొర్రె, మేకల అంగడికి తమ గొర్రెలను, మేకలను అమ్మకాలు, కొనుగోలు చేపట్టడానికి అవసరమున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగడిలో అందరికీ గ్రామపంచాయితీ తరపున కనీస సౌకర్యాలను కలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, వార్డు సభ్యులు ఆంజనేయులు, అంగూరి ప్రవీణ్, బాల కిషన్ గౌడ్, కొత్త చెన్నయ్య, నాయకులు బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, నేవూరి శ్రీనివాస్ రెడ్డి, జవాజీ లింగం, ఎలగందుల బాబు, కర్రోల్ల ఎల్లయ్య, ఎరుపుల హనుమయ్య, గన్న శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం వెంకట్, మిరియాల్కర్ క్రాంతిలు స్థల పరిశీలన చేశారన్నారు.

## సైదాబాద్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



**జమ్మికుంట, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):**జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో బుధవారం రోజున ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ దాట్ల రమాదేవి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ రమాదేవిలు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల సమక్షంలో పొలాలవద్ద 20 లీటర్ల అగ్ని అస్త్రం తయారు చేసామన్నారు.అలాగే ప్రకృతి వ్యవసాయం లోని పద్ధతులను,తయారీ దాని ఉపయో గాలను క్లుప్తంగా రైతులకు వివరించామన్నారు .గ్రామంలోని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఆసక్తి చూపాలని దానివల్ల నేల ఆరోగ్యం, పర్యావరణ కాలుష్యం కలుషితం కాకుండా ఉంటుందని అలాగే రైతుకి పెట్టుబడి తగ్గుతుందని రైతులకు వారు తెలిపారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**జనం సాక్షి రాయికల్:**మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం మరియు రథోత్సవం సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రథోత్సవాన్ని తిలకించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జనం సాక్షి రాయికల్ :**మహాశివరాత్రి సందర్భంగా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవానికి విచ్చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి, రథోత్సవాన్ని తిలకించారు. ఈ ఉత్సవాలకు సంబంధించి, పలువురు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎంభారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచి గురులింగం మఠం వినయ్, వార్డ్ మెంబర్స్, గ్రామ స్థానిక నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తక్కల్లపల్లి పాఠశాల కిఐఎఫ్‌పి, కంప్యూటర్ కుర్చీల బహుకరణ




**కథలాపూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని తక్కళ్లపెల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి అదునాల సాయబుగారు ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం హైదరాబాద్ కు చెందిన క్యూరియ ఫార్మా కంపెనీలో సైంటిస్ట్ గా పని చేస్తున్న అదునాల సాయబు వారి కంపెనీ ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తక్కల్లపల్లికి సుమారు రెండు లక్షల విలువైన ఐ ఎఫ్ పి ప్యానెల్ మరియు పది కంప్యూటర్ కుర్చీలను బహుకరింప చేయడం జరిగినది. ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను మరవకుండా పాఠశాల అభివృద్ధిలో తన వంతు సహాయంగా పనిచేసే కంపెనీ ద్వారా పాఠశాలకు ఈ వస్తువులను బహుకరించడం చాలా సంతోషదాయకం అని పేర్కొన్నారు. అదునాల సాయబు కంపెనీ ద్వారా పాఠశాలకు చేసిన సేవకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ సర్పంచ్ రాజగంగారం మరియు గ్రామ ప్రజలు అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జె .లక్ష్మీనరసయ్య ఉపాధ్యాయులు రాజశేఖర్, ఖాలిద్ పాషా, హరినాథ్, చంద్రమౌళి సత్యనారాయణ, ప్రశాంత్, రఫీదా పాల్గొన్నారు.

# ముమ్మరంగా డ్రైయినేజీ పూడికతీత



**ముత్తారం ఫిబ్రవరి 18(జనంసాక్షి)**మండల కేంద్రమైన ముత్తారం గ్రామంలోని వివిధ వార్డులో డ్రెయినేజీల్లో పూడికతీత పనులు ముమ్మరంగాకొనసాగుతున్నాయి. బుధవారం గ్రామ పంచా యతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని ప్రధాన వీధుల్లో రహదారుల వెంబడి ఉన్న డ్రెయినేజీల్లో పూడికతీత పనులు కొనసాగు తున్నాయి. వర్షాకాలంలో మురికి నీరు డ్రైయిన్‌లలో కూడిక కారణంగా బయటకు పారుదల లేక నివాసాల వద్ద నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఎంతో కాలంగా డ్రైయిన్లలో దట్టంగా పేరుకుపోయిన మట్టి పూడికను బయటికి తీసి ట్రాక్టర్లలో పూడిక మట్టిని బయటకు మళ్లిస్తున్నారు. ఈ పనులను గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు వేక్షిస్తున్నారు. ఎంతోకాలంగా గ్రామంలో పట్టిపీడిస్తున్న డ్రెయినేజీ సమస్య పూడికతీత పనులతో పరిష్కారం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోపాటు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర ఏళ్లలో మీరు ఏం అభివృద్ధి చేశారు

**విప్ ప్రజలకు సమాధానం చెప్పాలి**
**వేములవాడ అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలో జరిగింది**
**ఆలయ విస్తీరణకు ముందడుగు**
**మీ సామాజిక వర్గానికే చైర్మన్, వైస్ చైర్మన్ పదవులా**
**బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి చెలిమెడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏళ్లలో వేములవాడ అభివృద్ధికి ఏం చేశారో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి చెలిమెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేశారు. వేములవాడలోని ఆయన నివాసంలో బుధవారం చెలిమెడ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువు కట్ట పనులు పూర్తయినట్లు చెప్పారు. గుడి చెరువు నింపేందుకు రూ 18 కోట్లతో సంకేపల్లి నుంచి మధ్య మానేరు నీటిని గుడి చెరువుకు పైపులైన్ తో తెప్పించింది కనబడుత లేదన్నారు. తిప్పాపూర్ మూలవాగు వంతెన పూర్తయి రెండో వంతెన 40 శాతం పని అయిందన్నారు. 100 పడకల ఆసుపత్రి, కూడళ్ళ సుందరీకరణ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అయినవన్నారు. తమ ప్రభుత్వంలో చేపట్టిన పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నట్టు చెప్పడం సరికాదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గం నుంచి వివిధ ఉప కులాల వారు ఉండగా మీ సామాజిక వర్గం నుంచే చైర్మన్, వైస్ చైర్మన్ ను ఎందుకు ఎన్నుకున్నారని మిగిలిన వారికి ఎందుకు అవకాశం ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అయన డిమాండ్ చేశారు. పట్టణంలో ఆర్య వైశ్యులు,మైనార్టీలు అధిక సంఖ్యలో ఉంటే ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదన్నారు. మున్సిపల్ చైర్మన్ పదవీకాలాన్ని రెండున్నర ఏళ్ల చొప్పున పంపకం చేశారన్న చర్చ పట్టణంలో నడుస్తుందని దీనిపై ప్రభుత్వ విప్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాజన్న ఆలయ న్ని రూ 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం అని చెపుతున్నప్పటికీ ఇప్పటికీ రూ 30 కోట్లు ఖర్చు చేయలేదన్నారు. రూ 50 కోట్ల బడ్జెట్ లాప్స్ అయిందన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాలని కోరారు. రాజన్న ఆలయాన్ని రాయితో నిర్మాణం చేపట్టాల్సి ఉండగా సిమెంట్ తో నిర్మించి రాయి అంటించాలని చూస్తున్నారన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి తాము పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.



## మున్సిపల్ ఎన్నికల్లో విప్ పాస్ కాలేదు..

మునిసిపల్ ఎన్నికల్లో ప్రభుత్వ విప్ పాస్ అయినట్లు చెప్పుకుంటున్నారని కానీ ఫెయిల్ అయినట్లు ఆయనకు తెలుసన్నారు. చైర్మన్ పదవి కావాలంటే 15 మంది కౌన్సిలర్లు గెలవాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీ 13 మంది కౌన్సిలర్లను మాత్రమే గెలిచిందన్నారు. 13 మంది కౌన్సిలర్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీకి 12,400 ఓట్లు వస్తే 5 మంది కౌన్సిలర్లు గెలిచిన బీఆర్ఎస్ పార్టీ 10,100 ఓట్లు సాధించిందన్నారు. ఓట్ల పరంగా బీఆర్ఎస్ కంటే కేవలం 2 వేల పైచిలుకు ఓట్లు మాత్రమే కాంగ్రెస్ కు అధికంగా వచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ 39 శాతం,బీఆర్ఎస్ 32 శాతం ఓట్లు సాధిస్తే బిజెపి 8 సీట్లు గెలిచి 21 శాతం ఓట్లు మాత్రమే సాధించిందన్నారు. ఎన్నికల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వచ్చిన ఓట్ల కంటే ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కేవలం 448 ఓట్లు మాత్రమే అధికంగా వచ్చాయన్నారు. అంటే గత రెండున్నరలుగా ప్రభుత్వ విప్ చేస్తున్న పనులకు కేవలం 448 మంది ఓటర్లు మాత్రమే అధికంగా ఆమోదం తెలిపారని ఇది ప్రజలు గమనించాలన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు బిఆర్ఎస్ పార్టీని నమ్మి ఓట్లు వేసిన పదివేల పైచిలుకు మంది ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. చైర్మన్ గెలిచే అవకాశం లేకున్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ను ప్రలోభాలకు గురిచేసి వైస్ చైర్మన్ పదవి ఇచ్చి చైర్మన్ గెలిచారని ఇది గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌గా గెలిచిన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం



**మెట్ పల్లి, ఫిబ్రవరి 18,(జనం సాక్షి )**మున్సిపల్ ఎన్నికల్లో 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా గెలిచిన టీ యు డబ్ల్యూ జే ఐజేయు మెట్ పల్లి గౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం రోజున ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశికుమార్ , అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ నూతన చైర్మన్ గారికి కార్మిక సంఘం నాయకులు సన్మానం



**మెట్ పల్లి ఫిబ్రవరి 18(జనం సాక్షి )**నూతనంగా ఎన్నికైన మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మున్సిపల్ కార్మిక సంఘం సభ్యులు,అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పూల బొకే ఇవ్వడం జరిగింది. మూడవ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ 13వ వార్డు కౌన్సిలర్ గుడి కందుల అజయ్ సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్ మా కార్మికుల సమస్యలు ఏదైనా ఉంటే పరిష్కరించాలన్నారు. పట్టణ అభివృద్ధికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి కార్మికుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంక శ్రీకాంత్,మధురమ్మ, అనిల్,ఏఐటీయూసీ కార్యదర్శి ఎండి ఉస్మాన్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టా దారులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



## వ్యవసాయ విస్తరణ అధికారి అనూష

**ముత్తారం ఫిబ్రవరి 18(జనంసాక్షి)**పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. బుధవారం ముత్తారం మండలంలోని మైదంబండ, ఖమ్మంపల్లి,ముత్తారం క్లస్టర్ లోని రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ( రైతు గుర్తింపు కార్డు) నమోదు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసి ప్రతి రైతుకు 14 అంకెల ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చేటటువంటి ప్రభుత్వ పథకాలు వర్తించబడుతాయన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 14 అంకెల ఐడిని పొంది భద్రపరుచుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అనూష తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు రైతులు ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకి అనుసంధానించబడినటువంటి (లింక్ అయినా )మొబైల్ ను రైతు స్వయంగా తీసుకొని తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పారుపల్లి, ఖమ్మంపల్లి,మచ్చుపేట గ్రామాలలో జాతీయ పకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలువేరి శ్రీలేఖ,హారిక, సౌమ్య, వార్డు సభ్యులు నాయకులు దుండే రాజేందర్,సాగర్,గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సి ఎం కప్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థినిలు



**జనం సాక్షి రాయికల్ :**ఇటీవల జగిత్యాల లోజరిగిన జిల్లా స్థాయి సి ఎం కప్ పోటీలలో రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన టి.అనూష, శేషి ప్రియ,నితీషా, అథ్లెటిక్స్ పోటీలలో ఎన్.షర్మిల బాస్కెట్ బాల్ నందు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు పోరండ్ల కిరణ్ పీడీ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల 20 వ తేదీ నుండి 22 వరకు హనుమ కొండ ,నిజామాబాదు లలో జరిగే అథ్లెటిక్స్ బాస్కెట్ బాల్ పోటీలలో,పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలను గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు, అభినందించారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు ఎంపిక



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోకల్ టు గ్లోబల్ అనే నినాదంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలకు సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.టేబుల్ టెన్నిస్ బాలికల విభాగంలో ఈ వర్షిత, సిహెచ్ ఖుషి,కే మనస్విని, ఎస్ సాత్విక, బాలుర విభాగంలో బి మణికంఠ, ఎండి అష్రఫ్, ఎస్ సృజన్, ఏం సహర్ష్ ఎంపిక కాగా వాలీబాల్ బాలుర విభాగంలో ఎం అక్షిత్ కుమార్, బాలికల విభాగంలో డి ప్రియదర్శిని, కే లాస్య, ఫుట్బాల్ బాలుర విభాగంలో హార్దిక్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.వారు మాట్లాడుతూ "క్రీడలతో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతా యని,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ ,శివ ,సతీష్ ,మమత ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావును మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ నూతన చైర్మన్ బిరుదు రాధాకృష్ణ సమత



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** సుల్తానాబాద్ నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణ సమత బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.తనను చైర్మన్గా ఆశీర్వదించి ఎన్నిక చేసినందుకు జీవితాంతం రుణపడి ఉంటానని బిరుదు రాధాకృష్ణ సమత స్పష్టం చేశారు.తనపై నమ్మకంతో మున్సిపల్ చైర్మన్ బాధ్యతల్ని అప్పగించినందుకు, చిత్త శుద్ధితో ప్రజలకు సేవ చేస్తూ, మా తండ్రి దివంగత బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం కృషి చేస్తానన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే విజయ రమణారావు సహాయ సహకారాలతో ముందుకెళ్తానని బిరుదు రాధాకృష్ణ సమత తెలిపారు.15 వార్డుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## నూతన మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్లకు అభినందనల వెల్లువా



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** నూతనంగా మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణ వైస్ చైర్పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్పలతలను బుధవారం పలువురు తమ నివాసాలలో కలిసి అభినందనలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. డీలర్ల సంఘం నుండి కొమరయ్య వేగోళం శంకర్ గౌడ్ భారతి తదితరులతోపాటు రఫీక్ సాజిద్ మోబిన్, పెరిక గిద్ద చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి దంపతులు, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ దంపతులు కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## అమిరీ శెట్టి శ్రావణి రాకేష్‌ను ఘనంగా సన్మానించిన మాటేటి కృష్ణప్రియ సంజీవ్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు ఫార్వార్డ్ బ్లాక్ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన అమీర్ శెట్టి శ్రావణి రాకేష్ ను బుధవారం ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్ ఘనంగా శాలువతో తమ నివాసంలో సత్కరించారు. విజయోత్సవ ర్యాలీ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఆశీర్వాదం తీసుకుంటున్న అమీరిశెట్టి శ్రావణి రాకేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమీరీ శెట్టి రాజలింగం,అమిరిశెట్టి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ కాన్వాయ్ పై దాడి హేయమైన చర్య

### వెంటనే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా లో క్యాతన్ పల్లి చైర్ పర్సన్,వైస్ చైర్పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లిలో పర్యటిస్తున్న మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాన్వాయ్ పై బాల్క సుమన్ అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, దళిత సామాజిక హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి గడ్డం సతీష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంఘటన ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ అధికారంలో ఉండగా ఐదు సంవత్సరాలు ఎంపీగా ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసినటువంటి బాల్క సుమన్, నీతిమాలిన రాజకీయాల కోసం,బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిగా హుందాగా వ్యవహరించవలసినటువంటి బాల్క సుమన్ నిత్యం ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నిస్వార్థమైన ప్రజాసేవ చేస్తున్నటువంటి మంత్రి వివేక్ వెంకటస్వామి పైన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కాన్వాయ్ పైన బాల్క సుమన్ అనుచరులతో దాడి చేయడం బాధాకరం. ఈ సంఘటనపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిపైన హత్యాయత్నం కేసు నమోదు చేయాలని గడ్డం సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ ఘటనలో గాయపడినటువంటి వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని గడ్డం సతీష్ కుమార్ సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక మంత్రి కాన్వాయ్ పై దాడి జరగడం చూస్తుంటే, మంత్రులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఏమి రక్షణ దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.బాల్క సుమన్ పై అనుచరులపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని గడ్డం సతీష్ కుమార్ పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్ర మాలను ఉధృతం చేస్తామని గడ్డం సతీష్ కుమార్ హెచ్చరించారు.



# విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను అధిగమిస్తారు

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 18(జనంసాక్షి) :** విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను అధిగమిస్తారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, విద్యార్థిని విద్యార్థులు పార్టీ శ్రేణులు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణారావుకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక మైన దశలకు, స్టూడెంట్స్ భవిష్యత్తుపై సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత దురఅలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాల న్నారు. తద్వారా తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. తాను ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి కాలేజీకి అభివృద్ధికి పాటుపడుతున్నట్టు తెలిపారు. హై స్కూల్ కు పక్కా భవనం నిర్మిస్తున్నట్టు, త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. సుల్తానాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కాలేజీకి సొంత భవనం నిర్మాణం కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని, రూ .15 కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదువులు చదివిన ఫ్యాకల్టీ ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరనున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలను ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, నూతన,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, హై స్కూల్ హెచ్ఎం రత్నాకర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జి ప్రభాకర్, సీనియర్ లెక్చరర్,శ్రీధర్, రామ్ రెడ్డి ,డిఐఈఓ కల్పన, కౌన్సిలర్లు చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, ఈర్ల స్వరూప, మాజీ సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నేత దన్నాయక్ దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, కాంగ్రెస్ నాయకులు వేఅబ్బయ్య గౌడ్, అమి రిశెట్టి రాజలింగం, అమి రీ శెట్టి తిరుపతి, గరిగే శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, గా దాసు రవీందర్,కందుకూరి ప్రకాష్ రావు, రఫిక్, ఆరేపల్లి కిరణ్, మార్కెట్ డైరెక్టర్ బక్కయ్య, ఉపాధ్యాయులు కళాశాల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొనగా, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల సిబ్బంది లక్ష్మణ్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం--బిజెపి నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**మా ఎమ్మెల్యే రమణారెడ్డి ని తీసుకురావడానికి మేం సిద్ధమని బిజెపి నాయకులు అన్నారు.మీ షబ్బీర్ అలీ ని తీసుకురావడానికి మీరు సిద్ధమా అని ప్రశ్నించారు.స్థలం, సమయం మీరే చెప్పండని సవాల్ చేశారు.షబ్బీర్ అలీ పై మా నాయకుడు రమణన్న చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేం సిద్ధమని అన్నారు.ప్రజల మధ్య ఉన్న నాయకుడు మా రమణన్న అని,డబ్బుల కోసమే రాజకీయం చేసే నాయకుడు షబ్బీర్ అలీ 2028 లో రమణన్న పై పోటీ చేసి గెలిచే సత్తా షబ్బీర్ అలీ కి ఉందా అని ప్రశ్నించారు.బీజేపీ నాయకులు. మంగళవారం గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి షబ్బీర్ అలీ పై మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలపై నిన్న కొంత మంది కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన తీరుపై నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు, కౌన్సిలర్ లు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కనీసం కౌన్సిలర్ గా గెలవలేని నాయకులు సైతం ఎమ్మెల్యే ని విమర్శించడం శోచనీయం అని, అవినీతి చరిత్ర కలిగిన వారు అవినీతి మచ్చ లేని మా నాయకుడిపై ఆరోపణ చేయటం సిగ్గు చేటని అన్నారు. కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాసన సభ్యునిగా ఎన్నికైన తర్వాత అనేక అభివృద్ధి పనులకు అంకురార్పణ చేశారని, షబ్బీర్ అలీ కొబ్బరి కాయ కొట్టడం తప్ప ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం అని, మా ఎమ్మెల్యే, రమణ రెడ్డి ని తీసుకురావడానికి మేం సిద్ధం అని, షబ్బీర్ అలీ ని తీసుకురావడానికి మీరు సిద్ధమా పై మా నాయకుడు రమణన్న చేసిన ఆరోపణలు నిరూపించడానికి మేం సిద్ధం అని అన్నారు. ప్రజల మధ్య ఉన్న నాయకుడు మా రమణన్న అని డబ్బుల కోసమే రాజకీయం చేసే నాయకుడు షబ్బీర్ అలీ అని హితవు పలికారు.2028 లో రమణన్న పై పోటీ చేసి గెలిచే సత్తా షబ్బీర్ అలీ కి ఉందా అని అన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను ముందే నిర్దేశించుకోవాలి

## బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

## ఘనంగా ఉషోదయ 29వ వార్షికోత్సవ వేడుకలు



**బోధన్, ఫిబ్రవరి 18 ( జనంసాక్షి ) :** విద్యార్థులు లక్ష్యాలను ముందే నిర్దేశించుకుని వాటి సాధనకు మార్గాలను అన్వేషించుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ ు మహిళా జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో చేపట్టే లక్ష్యాలపై ముందుకు సాగాలన్నారు. అందుకు మార్గాలను అన్వేషించుకొని వాటిని సాధించడం ద్వారా కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. లక్ష్యసాధనకు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా ముందుకు సాగాలని అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని వికాస్ మహతో స్పష్టం చేశారు. బోధన్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే విద్యతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకొని దుర అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. కళాశాల సెక్రెటరీ ు కరస్పాండెంట్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ, విధ్యార్థుల భవిష్యత్ ఉజ్వలంగా ప్రకాశించాలని దానికోసం విధ్యార్థులందరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ దుష్యంత్, రమణి, సునీత, కళాశాలల ప్రిన్సిపల్స్ ఆనందరెడ్డి, ప్రసాద్, అధ్యాపకులు, విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోతుల బెడదా కోసం కోటి తిప్పలు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో పెద్దిగారి సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ కోతుల బెడదా లేకుండా చేయడం కోసం ఎలుగుబంటి వేశాధారణతో చిన్న ప్రయత్నం చేయించారు.ఈ ప్రయత్నంలో భాగంగా బుధువారం ఎలుగుబంటి వేషాధారణతో ఉన్న వ్యక్తితో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్,వార్డ్ సభ్యులు శేఖర్, వెంకట్రావ్, శ్రీనివాస్, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట దర్మేందర్,శంకర్, బాల్ నర్సయ్య,బాలయ్య, అశోక్, భాస్కర్,బాబు, శ్రీనివాస్, పర్శరాములు తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని పెంకుటిల్లు,రేకుల ఇండ్లు డాబా ఇండ్లు అని తేడా లేకుండా చిందర వందర చేస్తున్నాయని పేర్కొన్నారు.ఇంట్లో మనుషులు ఉన్నా సరే నేరుగా వంటగది లోకి వెళ్లి కూరగాయలు,పప్పులు ఏది ఉంటే అదే ఎత్తుకెళుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు.వీటిని అరికట్టడానికి ఎలుగుబంటి వేషధారణతో ఇది చిన్న ప్రయత్నం మాత్రమేనని తెలిపారు. ఇలా కూడా కోతులు వెళ్లకపోతే వెళ్లే మార్గం వెతుకుతామని ఆ దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## ఎడపల్లిలో భక్త హనుమాన్ వార్షికోత్సవ వేడుకలు

**ఎడపల్లి, ఫిబ్రవరి 18 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని ఇబ్రహీంపూర్ భక్త హనుమాన్ మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని ఇబ్రహీంపూర్ శివారు రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆలయాన్ని ఎంతో అందంగా అలంకరించిన రైతులు ఉదయం నుండే అన్నదాన ఏర్పాట్లలో నిమగ్నమైనారు. అనంతరం నిర్వహిoచిన మహా అన్నదానం కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేటికీ ఆలయాన్ని ప్రారంభించి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా ఇబ్రహీంపూర్ రైతుల ఆధ్వర్యంలో మహా అన్నదానానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఇందుకు సహకరించిన గ్రామస్తులకు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేద పండితులు మహేష్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు బంజ కామప్ప, పోల మల్కారెడ్డి, నాయుడు పోతన్న, బొబ్బిలి శ్రీనివాస్, బంజ శంకర్, న్యావనంది సుభాష్, న్యావనంది గంగాధర్, న్యావనంది రాములు, ఇందూరు శంకర్, బంజ గణేష్, కొప్పుల సదానంద్, కట్కం పెద్ద సాయిలు, కట్కం నడిపి సాయిలు, కట్కం చిన్న సాయిలు, కట్కం అఖిల్, వార్డు మెంబర్ కట్కం అరుణ్, చెర్ల శంకర్, కేసరి రమణ గౌడ్, అల్లడి శ్రీను, కల శ్రీను, కట్కం శ్రీను, అబ్బరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**బోధన్, ఫిబ్రవరి 18 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్ధిని విద్యార్థు లు వేసిన డాన్సులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుమాలంచ ప్రిన్సిపాల్ జాఫర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మెరుగైన విద్యను అందించడంతోపాటు విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేక వసతులు సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కళాశా లలో చేరాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నికత్ కౌసర్ మాట్లాడుతూ, కళాశాల చరిత్రను, సాధించిన విజయా లను విద్యార్థులకు తెలిపారు. భవిష్యత్తులో సైతం మెరుగైన ప్రతిభను కనబరిచి కళాశాల పేరును నిలబెట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్ర మంలో పెద్దపల్లి శ్రీనివాస్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి మహిళ ఆత్మహత్య



**మల్లాపూర్ ఫిబ్రవరి18 (జనంసాక్షి)** మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన పుల్లూరి నీల భర్తబాలయ్య, 60 సం, తెనుగు కులముకు చెందిన చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఏ అనిల్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే పిర్యాది ఇటిక్యాల గ్రామానికి చెందినది కూలి పని చేసుకుంటూ జీవిస్తుంది . తన నాన్న పుల్లూరి బాలయ్య 2017 సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందినాడు. అతనికి ఇద్దరు భార్యలు మొదటి భార్య గంగు ఆమె చనిపోయిన తర్వాత మృతురాలు పుల్లూరి నీల ను పెండ్లి చేసుకున్నాడు. వారికి చింతల రమ మరియు పుల్లూరి రమేష్ అను వారు సంతానం. ఇద్దరికీ వివాహం అయినది.రమేష్ ప్రస్తుతం ఉపాధి కొరకు కోరుట్లలో ఉంటూ జీవిస్తున్నాడు. మృతురాలు గత మూడు నెలల కింద తనకు తానుగా కిందపడిపోవడంతో ఆమె ఎడమ చేయి విరిగినది. అప్పటినుండి మానసికంగా కృంగిపోతూ బాధపడుతుండేది.ప్రస్తుతం ఇంటిలో మృతురాలు ఒక్కమేనే ఒంటరిగా ఉంటూ బాధపడుతూ ఈ క్రమంలో ముత్యంపేట గ్రామ శివారులో బూస అనిల్ తోట పక్కన ఉన్న చెరువులో తనకు తానుగా దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయినది అని చింతల రమ లి/నీ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు.

## న్యాయ సహాయంగా సైకె గంగామణికి ఆర్థిక సహాయం



**ఆర్మూర్, ఫిబ్రవరి 18 (జనం సాక్షి):** ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ సహాయంగా సైకె గంగామణికి ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు.ఆర్మూర్ పట్టణంలోని 31వ అవార్డుకు చెందిన సైకె గంగామణి బీడీ కార్మికురాలుగా పనిచేస్తుంది. కుమారుడు మణిదీప్,భర్త కాలం చేసి మరణించాడు.కుమారుడు మణిదీప్ కి ఇంస్టాగ్రామ్ లో అపరిచిత వ్యక్తి పరిచయమై స్నేహం పెంచుకున్నాడు.ఈ క్రమంలో మయన్మార్ లో ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించాడు. మణిదీప్ తన ఇద్దరు మిత్రులను పరిచయం చేయగా మయన్మార్ వెళ్లారు. ఇది కాస్త ఒకరి నుండి ఒకరికి చేరి సుమారు 6 మందికి పైగా మయన్మార్ వెళ్లి మోసపోయారు దినంతటికీ కారణంగా భావించిన పోలీసులు మణిదీప్ ను అరెస్టు చేసి జైలుకు పంపారు.దీంతో మణిదీప్ తల్లి సైకె గంగామణి నిరుపేదరాలు కావడంతో కాలనీవాసులందరూ కలిసి ఈఆర్ ఫౌండేషన్ దృష్టికి తీసుకోవచ్చారు.ఆ కాలనీ నాయకుడు బాశెట్టి రాజ్ కుమార్ తో కలిసి ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్ ను కలిసి ఆమె మొర వినిపించింది.దీంతో స్పందించిన ఈఆర్ ఫౌండేషన్ కోర్టుకు, సాక్షులకు సంబంధించిన సహాయం కోసం రూ.20 వేలు ఆమె చేతికి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో, సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మానవతా దృక్పథంతో తమకు తోచిన సహాయం చేయడం జరిగిం దని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, వార్డు కాలనీవాసులు ఉన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## కొండాపూర్ గ్రామంలో పర్యటించిన అధికారులు



**చిగురుమామిడి ఫిబ్రవరి18(జనంసాక్షి) :**ప్రస్తుత వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు .కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో అధికా రులు ఎండాకాలంలో వచ్చే త్రాగునీటి ఎద్దడిపై బుధవారం గ్రామ సందర్శన నిర్వహించారు.ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్లు, రక్షిత మంచినీటి ట్యాంకుల వద్ద గేటు వాల్లు రిపేరింగ్లు, త్రాగునీటి పైపులైన్లు లీకేజీలు, త్రాగునీటి ట్యాంకులను,బావులను పరిశీలిం చారు.వచ్చే ఎండాకాలంలో త్రాగునీటి సమస్య ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్,ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్,మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ జ్ఞానేశ్వరి,పంచాయతీరాజ్ శాఖ ఏఈ నిరంజన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిని,వార్డు సభ్యులు గుడాల ఉమా, కనగండ్ల సునీలు,శనిగరం రాజయ్య, బింగి మాధవి,రెడ్డి అయిలయ్య,నూర్ మహమ్మద్,గ్రామ కారోబార్ బింగి గణేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాందీపని జూనియర్ కళాశాలల 25 వ వార్షికోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**మంగళవారం సాందీపని జూనియర్ కళాశాలల 25వ వార్షికోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం ముఖ్యఅతిథిగా డాక్టర్ పైడి ఎల్లారెడ్డి గౌరవ అతిథిగా మరియు ప్రముఖ నటుడు, మోటివేషనల్ స్పీకర్ కె.వి ప్రదీప్ ప్రధాన వక్తగా హాజరయ్యారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి ప్రయత్నించాలని భిన్నంగా ఆలోచించి ఆలోచనలను ఆచరణలో పెట్టి విజయం సాధించాలని పేర్కొన్నారు చాలా రకాలు ఉదాహరణ వివరించి విద్యార్థులను ప్రభావితం చేశారు పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో సమయం వృధా చేసుకోకుండా చదువుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం సూచించారు. విద్యార్థులు నైపుణ్యాలను సంపాదిస్తే ఏ రంగంలోనైనా మంచి భవిష్యత్తు ఉంటుందని డాక్టర్ పైడి ఎల్లారెడ్డి పేర్కొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో సుమారు 2400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్లు జనార్దన్, రెడ్డి, పెంటయ్య,అశోక్ రావు, హరిస్మరణ్ రెడ్డి, బాలాజీ రావు, రాజేశ్వరరావు ప్రిన్సిపాల్స్, ఉపన్యాసకులు మరియు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సన్మానం



**కమ్మర్పల్లి ఫిబ్రవరి 18(జనంసాక్షి)**లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో బుధవారం రోజున మండలంలోని వివిధ పాఠశాల కు చెందిన రాష్ట్రజాతీయ స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా మండల విద్య అధికారి ఆంధ్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లుక్క గంగాధర్ మాట్లాడుతూ క్రీడలు మానసికస్థితి మెరుగుపరచుకోవడమే కాకుండా శారీరిక దారుధ్యాన్ని పెంపొందించుకోవడానికి అలాగే మానవ సంబంధాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు.చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ ఉంటే స్పోర్ట్స్ కోటాలో కూడా ఉద్యోగాలు సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి రేవతి నలిమేల గంగాధర్,కోశాధికారి తెడ్డు రమేష్,బద్దం రాజశేఖర్, చింత ప్రదీప్, సుంకరి విజయ్,గుండోజి రవీందర్,సింగరి రాజేశ్వర్ ప్రధానోపాధ్యాయులు సాయన్న పీఈటీలు పిడి లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్,సిలెండర్ పంపిణీ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 18( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం అవునుర్ గ్రామంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ గారి ఆధ్వర్యంలో చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవునూర్ (సర్పంచ్)నక్కదాసారి రవి(ఉప సర్పంచ్) నక్కల రాజు గారు శక్తీ కేంద్ర ఇంచార్జి కటకం మహేష్ ముస్తాబాద్ మండల కార్యదర్శి నర్రా ప్రశాంత్ రెడ్డి ఉ బూత్ అధ్యక్షులు గంగాడి యాదిరెడ్డి,ఆంధ్రపు శివ,నవీన్ ఉ కాసరపు రవి,పొన్నాల సత్యం రెడ్డి, ఇర్రి బలరెడ్డీ, గంగాడి బుచ్చిరెడ్డి, బద్దీ చంద్రరెడ్డి,పిట్ల నరేష్, గంగాడి శ్రీకాంత్, మంత్రి అవినాష్,పిట్ల రాజు,నక్కల శ్రీనివాస్ రెడ్డి,చిల్ల బాబు, నక్కదాసరి మదు, పాతూరి ప్రశాంత్ ముస్తాబాద్ మండల సోషల్ మీడియా కో కన్వీనర్ ధను ముదిరాజ్ గ్రామ ప్రజలు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి పొందాలి

### మండల వ్యవసాయ అధికారి వినోద్



**పిట్లం ఫిబ్రవరి 18(జనం సాక్షి)**దేశంలో ఆధార్ ఐడి ఉన్నట్లుగా రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి పొందాలని మండల వ్యవసాయ అధికారి వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని తిమ్మానగర్ గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ మీద అవగాహన కల్పించి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాలు అందటానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని గుర్తు చేశారు. వ్యవసాయ రంగానికి పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. మండల పరిధి లోని రైతులు ఆయా గ్రామాల ఏఈఓ ల వద్ద రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే అబద్ధాలతోనే రాజకీయ ప్రస్థానం- కాంగ్రెస్ నాయకుల ఆరోపణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (జనం సాక్షి)**షబ్బీర్ అలీ జోలికొస్తే ఊరుకోమని కాంగ్రెస్ నాయకులు ఘాటు హెచ్చరిక చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిప్పులు చెరిగాయి. రాజకీయ ఉనికి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తూ, సంస్కారహీనంగా మాట్లాడు తున్న ఎమ్మెల్యే , వారి అనుచరుల తీరును తీవ్రంగా ఖండించారు.బుధవారం కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, బీబీపేట మండల అధ్యక్షుడు సుతారి రమేశ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాచారెడ్డి మండల అధ్యక్షుడు నౌసి లాల్ నాయక్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు.ఎమ్మెల్యే రమణారెడ్డి ఒక మానసిక రోగని నాయకులు విమర్శించారు.కన్న తండ్రిపైనే చేయి చేసుకున్న చరిత్ర కలిగిన వ్యక్తికి, తమ నాయకుడు షబ్బీర్ అలీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.గతంలో విద్యార్థి సంఘాలు మీ ఇంటిని ముట్టడించి మీ తండ్రిపై దాడికి ప్రయత్నించినప్పుడు, కాపాడింది షబ్బీర్ అలని వారన్నారు.సొంత పార్టీ ప్రధానమంత్రి మోడీని కూడా విమర్శించే వ్యక్తికి, ఎదుటివారిని గౌరవించడం తెలియదని ఎద్దేవా చేశారు.అఫిడవిట్ నిండా అబద్ధాలే అని,ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ అంతా అబద్ధాల మయం అని నాయకులు ఆరోపించారు.ఆస్తుల మాయాజాలం లక్షల్లో ఇన్కమ్ టాక్స్ చెల్లించే వ్యక్తి,150 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పడం ప్రజలను వంచించడమే. నీపై ఇన్కమ్ టాక్స్ కేసులు వేస్తామని,డిగ్రీ కాలేజీ భూములు డిగ్రీ కాలేజీ భూముల్లో జరిగిన ప్రతి చిన్న అక్రమానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, దీనిపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు.వ్యాపారవేత్తల రక్షణ వైశ్యుల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యేకు, మార్వాడీల వల్ల వైశ్య వ్యాపారాలు దెబ్బతింటున్నా అడిగే దమ్ముందా అని నిలదీశారు.కత్తిపోట్ల డ్రామా ఆపకపోతే తరిమికొడతామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో కత్తిపోట్ల అంశాన్ని తెరపైకి తెచ్చి సానుభూతి పొందాలని చూడటం రమణారెడ్డికి అలవాటుగా మారిందని నాయకులు మండిపడ్డారు.కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది కదా దమ్ముంటే సిబిఐ లేదా ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేయించి నిందితులను పట్టుకోవాలని సవాల్ విసిరారు.మరోసారి ఇలాంటి డ్రామాలు ఆడితే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు.పద్ధతి మార్చుకోవలని లేదంటే తిరగబడతామని,రెండు ఏళ్లు గడుస్తున్నా సొంత డబ్బులతో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించిన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు ఉసిగొల్పడం తగదన్నారు.నీకంటే దారుణమైన భాష మాకు వచ్చు. షబ్బీర్ అలీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.ఆధారాలు లేకుండా మా నాయకుని పై ఆయన కుటుంబ సభ్యులపై చేస్తున్న విమర్శలపై మరియు ఎలాంటి ఆధారాలు లేకుండా పత్రికల్లో రాసిన వారిపై మేము తప్పకుండా పరువు నష్టం దావ చేస్తామని,లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు తిరగబడే పరిస్థితి వస్తుంది, దానికి నీవే బాధ్యత వహించాలని ఘాటుగా హెచ్చరించారు.

## అల్లీపూర్‌లో వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర



**రాయికల్, జనం సాక్షి :**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకకి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.పురోహితులు అంగడి భువనేశ్వర్, విక్రమ్ ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పురవీధుల గుండా రథాన్ని లాగుతూ భక్తులు 'ఓం నమశ్శివాయ' అనే నామస్మరణతో అల్లీపూర్ మారుమోగింది. మహిళలు మంగళ హారతులతో రథానికి స్వాగతం పలికి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ రాజరాజేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రజా ప్రతినిధులు శ్రీధర్,నాగరాజు, శేఖర్, అల్లీపూర్ గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామ సర్పంచ్ ఎంబారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగు వినయ్ కుమార్, ఆలయ అనువంశికులు నామని శేఖర్, లక్ష్మి నర్సయ్య సుమన్, 8వ వార్డ్ మెంబర్ అనుమల్ల రాజ్ కుమార్, వార్డు మెంబర్లు పరశురాం, ప్రశాంత్, సాయికుమార్ , చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు మోఖీద్, సాగర్ రావు స్పందన, వేణు, అన్నదాన ట్రస్ట్ దాసారపు వేణు రావు, చిట్యాల భూమయ్య, బాలె చంద్రశేఖర్, సంజీవ్, గంగ శేఖర్ పొట్టవత్తిని నాగభూషణం, అనుమల్ల మల్లేశం, బండారి ముత్తయ్య, కారోబార్ రాజేందర్, మరియు గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తారం సర్పంచ్‌కి ఘన సన్మానం



**ముత్తారం ఫిబ్రవరి 18(జనంసాక్షి)** మండల కేంద్రం ముత్తారం గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుధాటి రవీందర్ రావును పూర్వ స్నేహితులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సహచర మిత్రులు మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నిక కావడం గర్వ కారణం అని అన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు పొందాలని స్నేహితులు ఆకాంక్షించారు.రాబోయే తరాలకు మీ సేవ ఉపయోగపడుతుందన్నారు.గ్రామ పాలన బాధ్యతలను గ్రామస్తుల ఆశలకు అనుగుణంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.అనంతరం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల కింద విడిపోయి వివిధ హోదాలతో ఉన్నవారు మళ్లీ అందరూ ఒకచోట కలుసుకోవడం అభినందనీ యమన్నారు. తమపై నమ్మకం నుంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి అందరినీ కలుపుకొని సమిష్టిగా పని చేస్తామని తెలిపారు.భవిష్యత్తులో తమ పదవ తరగతి మిత్రులందరికీ ఎలాంటి సహాయ సహకారాలు అందజేయడానికి ముందు ఉంటానని తెలిపారు..ఈ కార్యక్రమంలో నిమ్మతి సంపత్, భూపెల్లి మొగిలి,భూతం తోపాటు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ వాసికి అంతర్జాతీయ పురస్కారం

## జ్యోతిర్ వాస్తు కేసరి అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ బరిబద్దల హరిప్రసాద్ కి అంతర్జాతీయ స్థాయి గౌరవం

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తీగలగుట్ట పల్లిలో నివాసం ఉంటున్న ప్రముఖ జ్యోతిష్య వైజ్ఞానికులు,జ్యోతిర్ వాస్తు కేసరి అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ బరిబద్దల హరిప్రసాద్ కి అంతర్జాతీయ స్థాయి గౌరవం దక్కింది. జ్యోతిష్య శాస్త్ర రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలకు గాను "గ్లోబల్ ఐకాన్ ఆఫ్ ఆస్ట్రో సైన్స్ అవార్డు" నుమంగళవారం రోజు తమిళనాడు రాష్ట్రంలో ఘనంగా ప్రదానం చేశారు. మహాబలి పురంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలోతమిళనాడు బీజేపీ కన్వీనర్ సెల్వీ చేతుల మీదుగా డాక్టర్ హరిప్రసాద్ కి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందజేశారు. ఈ గౌరవంతో కరీంనగర్ జిల్లా పేరు జాతీయంగా, అంతర్జాతీయంగా మరింత వెలుగులోకి వచ్చింది. స్థానికులు, శ్రేయోభిలాషులు, అభిమానులు డాక్టర్ హరిప్రసాద్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.





## లక్కారంలో కేసీఆర్ కప్ టోర్నమెంట్

**ముత్తారం ఫిబ్రవరి 18(జనంసాక్షి)**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేరిట 2026 క్రికెట్ టోర్నమెంట్‌ను ముత్తారం మండలం లక్కారం గ్రామంలో స్థానిక సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయన్నారు. టోర్నమెంట్‌లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి అనేక టీంలు పాల్గొంటున్నాయని చెప్పారు.గెలిచిన జట్టుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతి,రన్నరప్ ట్రోఫీ బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగపెల్లి రమేష్ తోపాటు బర్ల కొమురయ్య,బూడిద ప్రసాద్,ఆర్గనైజర్లు వేణు సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## స్వంత ఖర్చులతో రెండు గ్రామాల్లో
# బస్ షెల్టర్ నిర్మిస్తా స్థలం చూపండి

**బస్ షెల్టర్ లేక ప్రయాణికుల ఇబ్బందులు..**

**ముందుకు వచ్చిన ముదిమాణిక్యం యువకుడు జెరిపోతుల రాజు**

**చిగురుమామిడి ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**
మండలం లోని ముదిమాణిక్యం, రామంచ గ్రామాల్లో ప్రయాణి కుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రెండు గ్రామాల్లో తన సొంత ఖర్చులతో బస్ షెల్టర్ నిర్మిస్తానని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల రాజు అనే యువకుడు ముందుకు వచ్చి ఆదర్శంగా



నిలుస్తున్నారు.రెండు గ్రామాల్లో బస్ షెల్టర్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని కేటాయిస్తే యుద్ధ ప్రాతి పదికన బస్టాండ్ నిర్మాణాలు చేస్తానని రాజు ఆయా గ్రామ సర్పంచ్ లకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు బుధవారం వినతి పత్రాలను అందజేసినట్లు చెప్పారు.ఈ రెండు గ్రామాల్లో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు,వర్షాలకు చాలా ఇబ్బంది పడుతున్నారని రాజు ఆవేదన వ్యక్తం చేశారు.రెండు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించి ఆసక్తితో,సొంత ఖర్చులతో నిర్మించడానికి స్థలం చూపించి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని రాజు ఆయా గ్రామాల సర్పంచ్ లను కోరారు.



## కలశాలతో దిండి శోభాయాత్ర..
## 18 సంవత్సరాలుగా కొనసాగిన సప్తహ కార్యక్రమం

**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 18 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గత వారం రోజులుగా కొనసాగిన అఖండ హరినామ సప్తహా పండుగ బుధవారంతో ముగిసింది. ఉదయం గ్రామస్తులు మంగళహారతులు, కలశాలతో గ్రామ ప్రధాన పుర వీధుల గుండా దిండి శోభయాత్ర నిర్వహించారు. కీర్తనకార్ వెంకట్రావు దేశాయ్ మహారాజ్ కాల కీర్తనలో భాగంగా శ్రీకృష్ణ మహత్యాన్ని భక్తులకు తెలియజేశారు. శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు కీర్తనకార్ వెంకట్రావు దేశాయ్ మహారాజ్ కు నూతన వస్త్రాలతో సన్మానించారు. తదనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. 18వ సంవత్సరాలుగా సప్తహా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం పంచాయతీ
# పాలన కొనసాగాలి

విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.  పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణాలు జరగడానికి వీలు లేదని, నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తూ వాటిని ఆపివేయాలని , అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ వద్దని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ పాలనలో సర్పంచ్ లను భాగస్వామ్యం చేయాలని, మండల పంచాయతీ అధికారులు రెగ్యులర్గా పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ లను పూర్తి స్థాయిలో తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీపై పనిముట్లు

**వేములవాడ (జనంసాక్షి):**
రైతులకు సబ్సిడీ పైన వ్యవసాయ పనిముట్లు కోసం చివరి అవకాశము 2025-26 కు గాను వ్యవసాయ పరికరములు కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పిచ్చికారి దబ్బాలు, రోటేవేటర్లు, ఎంబి నాగలి, వరి బేలర్ ,పవర్ టిల్లర్, గడ్డి కత్తిరించే యంత్రం తదితర పరికరాలు 40 నుండి 50% వరకు సబ్సిడీ లో ఉన్నాయి. ధరఖాస్తు ఫారం, రైతు పట్టా పాస్‌బుక్, ఆధార్ ,వ్యవసాయ



ట్రాక్టర్ ఆర్ సి, ఫోటో తో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.కావున రైతు సోదరులు ఈ అవకాశన్ని వినియోగించుకోవలనీ వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కిరణ్ తెలిపారు.

# భీమేశ్వర స్వామికి మొక్కు చెల్లించిన ప్రభుత్వ విప్ ఆది

**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.మొక్కు చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభిమానివేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా ఆ ల య ా ని కి విచ్చేశారు. ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యేగా గెలిస్తే స్వామివారికి ఎమ్మెల్యే ఎత్తుకు సమానంగా తులాభారం బెల్లం పంచిపెడతామని మొక్కుకున్నారు.తమ మనసులో పెట్టుకున్న సంకల్పం నెరవేరడంతో,



స్వామివారి సన్నిధిలో తులాభారం బెల్లం పంచిపెట్టి మొక్కును చెల్లించుకున్నారు.